SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 837 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 27-06-2026



ప్రభుత్వానికి విజయశాంతి
## కీలక ప్రతిపాదన

- ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ కాలేజీలు కనీస ప్రమాణాలు పాటించాలన్న విజయశాంతి
- చాలా కాలేజీల్లో వసతులు లేవన్న విజిలెన్స్ నివేదికను గుర్తుచేసిన ఎమ్మెల్సీ
- ప్రమాణాలు పాటించని కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

**హైదరాబాద్ :** తెలంగాణలోని ప్రైవేట్ కాళాశాలల యాజమాన్యాలు ఫీజులు వసూళ్లతో పాటు, కనీస విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి - మిగతా 2 లో

తెలంగాణ ప్రభుత్వ కొత్త
## సీఎస్‌గా సంజయ్ జాజు




- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఈ నెల 30తో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం పూర్తి
- 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు
- ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు
- జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చిన సంజయ్ జాజు

# డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం
# సమిష్టి పోరాటం అవసరం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అవగాహనతోనే మాదక ద్రవ్యాల నియంత్రణ సాధ్యం
- ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా డ్రగ్స్‌పై పోరాడాలి
- మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం-ప్రజలు కలిసి పనిచేయాలి
- డ్రగ్స్ సమాజాన్ని, కుటుంబాలను నాశనం చేస్తాయన్న సీఎం



**హైదరాబాద్ :** సమాజాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయి. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను - మిగతా 2 లో

# యువత భవిష్యత్తు కోసం
# డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం
- డ్రగ్స్‌పై పోరాటం యువత భవిష్యత్తు కోసమే అని గుర్తించాలి
- డ్రగ్స్ బాధితులు తిరిగి జీవితాలు నిర్మించుకోవడానికి సహాయం చేస్తామన్న సీఎం చంద్రబాబు
- యువశక్తే దేశానికి పెట్టుబడి
- డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి :** డ్రగ్స్‌పై జరుగుతున్న పోరాటం అంతిమంగా మన యువత కోసం, వారి కలలు, ఆరోగ్యం, భవిష్యత్తు కోసమేనని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చంద్రబాబు పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదం మోపడానికి, ఇందుకు బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.వ్యసనంతో పోరాడుతున్న వారికి సాధ్యమైన మద్దతును అందిస్తూ, వారు గౌరవంగా కోలుకుని, జీవితాలను తిరిగి నిర్మించుకోవడానికి సహాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కేంద్రమనేది ఇక గత చరిత్ర అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ, కోలుకోవాలని ఆశించే వారికి ఒక భరోసాలా నిలుస్తూ ప్రతి కుటుంబానికి సురక్షితమైన భవిష్యత్తును అందిస్తుందని వెల్లడించారు.యువశక్తే దేశానికి పెట్టుబడి, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ - మిగతా 2 లో

బులియన్ మార్కెట్‌లోకి
## 'జొన్నగిరి' గోల్డ్



- ఏపీ మ్యాప్‌తో మెరుస్తున్న 24 క్యారెట్ల స్వచ్ఛత
- కర్నూలు షరాఫ్ బజార్‌లో అమ్మకానికి జొన్నగిరి బంగారు బిస్కెట్లు
- 50, 100, 500 గ్రాముల బరువుల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన 'జియో మైసూర్'
- 500 గ్రాముల బిస్కెట్‌పై ఏపీ మ్యాప్

కర్నూలు జిల్లా జొన్నగిరిలో ఉత్పత్తి అయిన స్వచ్ఛమైన బంగారం బులియన్ మార్కెట్లోకి వచ్చేసింది. 'జియో మైసూర్' సంస్థ తవ్వకాల్లో వెలికితీసిన ఈ బంగారు బిస్కెట్లు కొనుగోలుదారులకు అందుబాటులోకి వచ్చాయి. కర్నూలు నగరంలోని ప్రసిద్ధ కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న షరాఫ్ బజార్‌లోని జ్యువెలరీ దుకాణాల్లో ఈ జొన్నగిరి బంగారం కనువిందు చేస్తోంది.ఈ నెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - మిగతా 2 లో




ఏపీలో నేటి నుంచి
## భారీ వర్షాలు

- ఏపీఎస్డీఎంఏ అలర్ట్
- వాతావరణ మార్పుల ప్రభావంతో ఏపీలో రేపటి నుంచి భారీ వర్షాలు
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు
- పలు కోస్తా, రాయలసీమ జిల్లాల్లో రానున్న రెండు రోజులు వర్ష ప్రభావం
- ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన


**అమరావతి :** వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నేటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. - మిగతా 2 లో

## ఆపరేషన్ సిందూర్
## అమరవీరులను ప్రకటించిన కేంద్రం



- ఆరుగురు అమరవీరుల పేర్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- నేషనల్ వార్ మెమోరియల్ వెబ్‌సైట్‌లో 'రోల్ ఆఫ్ ఆనర్-2025'లో చోటు
- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్
- ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ లోని గ్రానైట్ పలకలపై పేర్లు
- అగ్నివీర్ మురళీ నాయక్ ను అమరవీరుడిగా ప్రకటించిన కేంద్రం

**ఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆరుగురు అమరవీరుల పేర్లను కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా వెల్లడించింది. దేశ రక్షణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి వీరమరణం పొందిన ఆ జవాన్ల వివరాలను నేషనల్ వార్ మెమోరియల్ అధికారిక వెబ్‌సైట్‌లోని 'రోల్ ఆఫ్ ఆనర్-2025' జాబితాలో చేర్చారు. త్వరలో న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ - మిగతా 2 లో




వెనెజువెలాకు భారత్
## భారీ సాయం

- 'ఆపరేషన్ అమిస్తాద్' ప్రారంభం
- భీష్మ క్యూబ్‌లు, మందులు, 35 టన్నుల సహాయ సామగ్రి
- బయలుదేరిన 41 మంది వైద్య బృందం
- 235కు చేరిన మృతుల సంఖ్య వేలాది మంది గల్లంతు
- వెనెజువెలాకు అండగా ఉంటామని భారత్ హామీ

**ఢిల్లీ :** వరుస భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అండగా నిలిచింది. బాధితులకు అత్యవసర సాయం అందించేందుకు 'ఆపరేషన్ అమిస్తాద్' (స్పానిష్‌లో అమిస్తాద్ అంటే స్నేహం) పేరుతో ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానాల్లో వైద్య బృందం, భీష్మ క్యూబ్‌లు, మందులు, ఇతర సహాయ - మిగతా 2 లో

ఫిలిప్పీన్స్‌లో
## మరో భారీ భూకంపం

- 6.5 తీవ్రతతో ప్రకంపనలు
- దక్షిణ ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం
- మిండనావోలో 6.5 తీవ్రతతో ప్రకంపనలు
- ఎత్తైన ప్రాంతాలకు పరుగులు తీసిన ప్రజలు



**ఢిల్లీ :** దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని మిండనావో ప్రాంతంలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం, - మిగతా 2 లో

ఎస్ఐఆర్‌కు ఏడాది పూర్తి
## 6 కోట్ల ఓట్లు తొలగింపు

- కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు ఏడాది పూర్తి
- ప్రక్షాళనలో భాగంగా దాదాపు 6 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించిన ఈసీ
- బిహార్‌లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం




**ఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియకు ఏడాది పూర్తయింది. ఈ ప్రక్షాళనలో భాగంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 6 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం తొలగించింది. ఈ భారీ తొలగింపులపై ప్రతిపక్షాలు, ఎన్నికల సంఘం మధ్య తీవ్ర మాటల యుద్ధం నడుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో మూడో దశ ప్రక్షాళన కొనసాగుతోంది.గత ఏడాది జూన్ 24న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. బిహార్‌లో ఈ ప్రక్రియ ద్వారా ఏకంగా 65 లక్షల ఓట్లను తొలగించారు. అయితే, పత్రాలు లేవన్న నెపంతో, అధికార బీజేపీకి మేలు చేసేందుకే ఎన్నికల సంఘం ఈ చర్యలకు పాల్పడుతోందని ప్రతిపక్షాలు, సామాజిక కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. కానీ, ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు ఏకగ్రీవ తీర్పుతో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ రివిజన్ ప్రక్రియ రాజ్యాంగబద్ధమైనదేనని స్పష్టం చేసింది. అయితే, ఈ ఓట్ల తొలగింపు ప్రభావం సంక్షేమ పథకాలపై - మిగతా 2 లో

# సంపాదకీయం

## పగబట్టిన ప్రకృతి!



శతాబ్ద కాలంలో ఎన్నడూ చవిచూడని పెను ఉత్పాతం గురువారం (స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి) వెనెజులాపై విరుచుకుపడింది. సెకన్ల వ్యవధిలో రెండుసార్లు వచ్చిన భూకంపాలు-- మొదట రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో, అటుపై 7.5 తీవ్రతతో--ఆ దేశాన్ని కాటేశాయి. వెంటవెంటనే ఇంత తీవ్రతతో భూకంపాలొస్తే జన నష్టం, ఆస్తి నష్టం అపారంగా ఉండే అవకాశాలుంటాయి. అటుపై వరసగా 30 సార్లు ప్రకంపనలు వచ్చాయంటే అదెంత భయానకమో ఊహించవచ్చు. దీంతోపాటే అమెరికాలోని కాలిఫోర్నియాలో, జపాన్‌లో సైతం భూకంపాలు రావటం ప్రపంచవ్యాప్తంగా చాలా మందిని భయపెట్టింది. వీటికితోడు కశ్మీర్‌లో కూడా స్వల్పంగా భూమి కంపించింది. భూ అంతర్భాగంలో ఏదో చోటు చేసుకోవటం వల్లే ఇలా జరిగిందన్న ఆందోళన కలిగినా ఇవి యాదృచ్ఛికమైనవేనని శాస్త్రవేత్తలు తేల్చారు. జపాన్‌లో ఎప్పుడూ భూకంపాల తాకిడి ఎక్కువ గనుక అక్కడ కూడా 7.2 తీవ్రతతో భూకంపం వచ్చినా పెద్దగా నష్టం కలగలేదు. ఇక వెనెజులా భూకంపానికి సంబంధించి అధికారిక లెక్కల ప్రకారం ఇంత వరకూ మృతుల సంఖ్య వందల్లోనే ఉన్నా... శిథిలాలు తొలగించాక ఇది వేలల్లోకి చేరినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే భూకంపాలు రావటంతో తప్పించుకునే వ్యవధి లేక చాలామంది శిథిలాల్లో చిక్కుకున్నారు. పీడ పోకుండానే పిశాచం పట్టుకున్న చందాన వెనెజులా వరస కష్టాలు ఎదుర్కొంటున్నది. ఈ ఏడాది జనవరిలో అమెరికా మెరైన్ దళాలు దాడి చేసి దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అపహరించి తమ దేశానికి తరలించాయి. ఇప్పుడు మదురోపై విచారణ ప్రహసనం నడుస్తోంది. అంతకు చాన్నాళ్ల ముందే అమెరికా ఆంక్షల చట్రంలో ఊపిరాడని దేశ ఆర్థిక వ్యవస్థ 2013 తర్వాత మరింత దెబ్బ తింది. చమురు నిల్వల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉన్న వెనెజులా అమెరికా పీడ లేకుంటే అత్యంత సంపన్నవంతమైన దేశంగా నిలిచేది. కానీ భారీ ద్రవ్యోల్బణం, అవినీతి, అమెరికా ఆర్థిక ఆంక్షల పర్యవసానంగా దాని జీడీపీ 80 శాతం పడిపోయింది. ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్యూజ్ నేతృత్వంలోని ప్రభుత్వం అమెరికా కను సన్నల్లో నడుస్తోంది. దీర్ఘకాలంగా ఉన్న 24,000 కోట్ల డాలర్ల రుణ చెల్లింపును పునర్వ్యవస్థీకరించాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్)ను ఆ దేశం కోరింది. ఈ రెండు భూకంపాలవల్లా దేశ ఆర్థికవ్యవస్థకు దాదాపు పదివేల కోట్ల డాలర్ల వరకూ నష్టం సంభవించి ఉండొచ్చని అమెరికా భౌగోళిక సర్వే అంచనా వేస్తోంది. ఆంక్షల వల్ల దశాబ్దాలుగా మౌలిక సదుపాయాల్ని మెరుగుపరచటం ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. వంతెనలూ, రోడ్లు, ఆసుపత్రులు, విద్యుత్ గ్రిడ్‌లు కాలం చెల్లినవి కావటంతో అవి భూకంపం తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇతరేతర విపత్తులు ముందస్తు సూచనలు అందించి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లడానికి వీలుగా మనిషికి కొద్దిపాటి వ్యవధినిస్తాయి. కానీ భూకంపాలు ఎలాంటి సూచనా అందించవు. ఏం జరిగిందో గ్రహించే లోగానే శిథిలాల గుట్టలతో భీతావహుల్ని చేస్తాయి. ఈసారి కొంత నయం. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్‌లో ఉండే యాక్సెలెరోమీటర్ అనే సెన్సర్ అయిదు, పది సెకన్ల ముందు హెచ్చరించటంతో చాలామంది అప్రమత్తమై భారీ భవంతులనుంచి దూరం జరిగి ప్రాణాలు కాపాడుకున్నారు. భూకంపం బయలు దేరినప్పుడు మొదట విడుదలై శరవేగంతో విస్తరించే పీ--వేవ్స్ (ప్రాథమిక తరంగాలు)ను ఆ సెన్సర్ పసిగడుతుంది. ఒకే ప్రాంతంలో అనేక ఫోన్లు ఈ పనిచేసినప్పుడు గూగుల్ క్లౌడ్ సర్వర్‌లోని అల్గారిథమ్ వెనువెంటనే అన్ని ఫోన్లకూ హెచ్చరిక సందేశాన్ని విడుదల చేస్తుంది. 'భూకంపాల క్రియాశీల దశ'లోకి భూమి చేరుకుని ఉండొచ్చని పదేళ్లక్రితం భూభౌతిక శాస్త్రవేత్తలు అనుమానాలు వ్యక్తం చేశారు. దానిపై ఇంతవరకూ నిర్ధారణగా చెప్పిందేమీ లేదుగానీ...దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రపంచ దేశాలన్నీ ముందు జాగ్రత్తలు తీసుకోవటం మేలు. జపాన్ ఈ విషయంలో చాలా ముందంజలో ఉంది గనుక, ఇతర దేశాలు దాన్ని అనుసరించాలి. అలాగే ప్రకృతికి చేటుతెచ్చే విధానాలు కట్టిపెట్టాలి. ఉన్నంతలో పర్యావరణహిత విధానాలు అనుసరిస్తే ఇలాంటి విపత్తులకు ఆస్కారం తక్కువ ఉంటుంది.

## ఏపీలో నేటి నుంచి భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి** - విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... నేడు ఉత్తరాంధ్ర, కాకినాడ, కోనసీమ, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందన్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా రానున్న కొద్దిరోజుల పాటు ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తన నివేదికలో పేర్కొంది.ఆదివారం (జూన్ 28) కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలకు ఆస్కారం ఉందని అధికారులు వివరించారు. వర్షాలు, ఈదురు గాలుల సమయంలో ప్రజలు చెట్లు, హోర్డింగ్‌ల కింద ఆశ్రయం పొందవద్దని సూచించారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, రైతులు, పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## ఫిలిప్పీన్స్‌లో మరో భారీ భూకంపం

**మొదటిపేజీ తరువాయి** - శుక్రవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో ఈ శక్తివంతమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో భయాందోళనకు గురైన తీరప్రాంత ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి, ముందుజాగ్రత్త చర్యగా ఎత్తైన ప్రదేశాలకు పరుగులు తీశారు.అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్), జర్మన్ రీసెర్చ్ సెంటర్ (జీఎఫ్‌జెడ్) నివేదికల ప్రకారం, దవావో రీజియన్‌లోని సారంగానికి 34 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో సుమారు 42 నుంచి 52 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం ధాటికి దవావో నగరంలోని భవనాలు కంపించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే, ఈ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు ప్రస్తుతానికి ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు.ఇదే ప్రాంతంలో జూన్ 8వ తేదీన 7.8 తీవ్రతతో సంభవించిన పెను భూకంపం నుంచి ప్రజలు ఇంకా కోలుకోకముందే తాజాగా మరోసారి ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఇటీవలి విపత్తు కారణంగా 81 మంది ప్రాణాలు కోల్పోగా, 1,300 మందికి పైగా గాయపడ్డారు. సుమారు 16 లక్షల మంది ఈ ఘటనతో ప్రభావితులయ్యారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' జోన్‌లో ఉన్న ఫిలిప్పీన్స్‌లో ఇటువంటి భూకంపాలు సంభవించడం సర్వసాధారణం.

## వెనెజువెలాకు భారత్ భారీ సాయం

**మొదటిపేజీ తరువాయి** - సామగ్రిని పంపింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. వెనెజువెలా ప్రజలకు ఈ క్లిష్ట సమయంలో భారత్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సహాయక బృందంలో 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన 41 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది వైద్యులు ఉన్నారు. అత్యవసర వైద్యం, శస్త్రచికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందించేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. విదేశాంగ శాఖ అందించిన సుమారు ఆరు టన్నుల వైద్య సామగ్రి కూడా వెంట తీసుకెళ్లారు. అలాగే ఆరోగ్య మైత్రి ప్రాజెక్టు కింద రూపొందించిన రెండు భీష్మ క్యూబ్‌లను కూడా పంపించారు. ఇవి విపత్తుల సమయంలో తాత్కాలిక ఆసుపత్రులుగా ఉపయోగపడే ఆధునిక వైద్య యూనిట్లు. వెనెజువెలాలో బుధవారం నిమిషం వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో ఇప్పటివరకు 235 మంది మృతి చెందారు. 1,500 మందికిపైగా గాయపడ్డారు. వేలాది మంది ఇంకా గల్లంతైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. రాజధాని కరాకస్, లా గువైరా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రెజిల్, మెక్సికో, అర్జెంటీనా తదితర దేశాలు కూడా సాయాన్ని ప్రకటించాయి.

## డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం సమిష్టి పోరాటం అవసరం

**మొదటిపేజీ తరువాయి** - పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## యువత భవిష్యత్తు కోసం - డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం


**మొదటిపేజీ తరువాయి** - నిర్మాణమే లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన మానవ వనరులైన యువశక్తి భగ్నం కాకుండా, రాబోయే తరాల అభివృద్ధికి వారిని ఒక పెట్టుబడిగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్మెంట్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫెరెంట్లీ ఏబుల్డ్, ట్రాన్స్జెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్ శాఖ, ఈగల్ సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నేడు(శుక్రవారం) స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాదకద్రవ్యాల జోలికి ఎవరూ పోకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ యాంటీ నార్కోటిక్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు 3.5 నుంచి 4 కోట్ల మంది గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని, ముఖ్యంగా 13 నుంచి 18



సంవత్సరాల వయసు వారు ఎక్కువగా దీనికి ఆకర్షితులవుతున్నారని హోం మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో కష్టాలకోర్చి, తమ స్థాయికి మించి పిల్లలను హాస్టల్స్‌లో ఉంచి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను యువత అపహాస్యం చేయవద్దని కోరారు.గంజాయి రవాణా, సాగును అరికట్టడానికి 450 మంది సిబ్బందితో పనిచేస్తున్న 'ఈగల్' టాస్క్ ఫోర్స్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని మంత్రి అనిత కొనియాడారు. గంజాయి లేదా డ్రగ్స్ రవాణా చేసినా, దగ్గర పెట్టుకున్నా, కన్స్యూమ్ చేసినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. పట్టుబడితే కనీసం ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి లేదా డ్రగ్స్ అమ్మకాలు, రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1972 నెంబర్‌కు దయల్ చేసి సమాచారం అందించాలని హోం మంత్రి పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీ సూర్యకుమారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా, 20 పాయింట్స్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్, ఎస్పీ ఈగిల్ కె. నగేష్ బాబు, జి. స్వరూపారాణి, రాష్ట్ర స్థాయి సమన్వయ సంస్థల చైర్ పర్సన్ ఉమారాణి, దేవి ఇనిస్టిట్యూషనల్ సొసైటీస్ చైర్ పర్సన్ దేవి, స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## బులియన్ మార్కెట్‌లోకి 'జొన్నగిరి' గోల్డ్

**మొదటిపేజీ తరువాయి** - ఈ బంగారు ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు. ఆ ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే తొలి బంగారు బిస్కెట్లను ఆయన ఆవిష్కరించారు. కర్నూలు ప్రాంతానికి చెందిన ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తులకు సీఎం స్వయంగా ఈ బిస్కెట్లను అందజేశారు. తొలి స్వదేశీ, స్థానిక బంగారు బిస్కెట్లను అందుకోవడంపై స్థానిక జ్యువెలరీ వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.జియో మైసూర్ సంస్థ ఈ బిస్కెట్లను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. మార్కెట్లో ఇవి 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బరువుల్లో లభిస్తున్నాయి. ముఖ్యంగా 500 గ్రాముల బిస్కెట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ బిస్కెట్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ్యాప్‌ను ప్రత్యేకంగా ముద్రించారు. అలాగే 'జొన్నగిరి గోల్డ్ మైన్' అనే పేరుతో పాటు స్వచ్ఛతను తెలిపే '999' నంబర్‌ను కూడా అచ్చు వేశారు. ఇది 24 క్యారెట్ల స్వచ్ఛతను కలిగి ఉంది. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం ఈ 500 గ్రాముల బిస్కెట్ విలువ సుమారు రూ.75 లక్షలకు పైనే ఉంటుంది. స్థానికంగా బంగారం ఉత్పత్తి కావడం మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. 'మన దేశంలో బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇందుకోసం ఏటా వేల కోట్లు వెచ్చించి విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకుంటున్నాం. ఇప్పుడు జొన్నగిరి గనుల ద్వారా స్థానికంగానే బంగారం లభిస్తోంది. దీంతో విదేశీ దిగుమతులపై ఆధారపడటం కొంతమేర తగ్గుతుంది. దీనివల్ల మన విదేశీ మారకద్రవ్యం దేశం దాటి పోదు. అంతిమంగా మన రూపాయి విలువ మరింత బలపడుతుంది' అని వ్యాపారులు అంటున్నారు. ఈ బంగారం స్థానికంగానే ఉత్పత్తి అవుతోంది. అయినప్పటికీ ప్రస్తుతానికి ప్రభుత్వ పరంగా దీనిపై ఎలాంటి పన్ను రాయితీలు లేవు. మార్కెట్లో విదేశీ బంగారానికి ఏ విధమైన పన్నులు వర్తిస్తాయో, దీనికి కూడా అవే వర్తిస్తాయి. కస్టమ్స్ డ్యూటీ, దిగుమతి సుంకం, జీఎస్టీ అన్నీ కలుపుకుని ఈ బిస్కెట్లను విక్రయిస్తున్నారు. నాణ్యతలో మాత్రం ఇది విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి ఏమాత్రం తీసిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రాయలసీమ ప్రాంతం విలువైన ఖనిజ సంపదకు పెట్టింది పేరు. ఉమ్మడి అనంతపురం జిల్లా వజ్రకరూరులో వజ్రాలు లభిస్తున్నాయి. ఇప్పుడు కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారం వెలికితీస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలులో ఒక స్పెషల్ ఎకనామిక్ జోన్ లేదా 'జ్యువెలరీ క్లస్టర్' ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఈ క్లస్టర్ ఏర్పాటైతే వేలాది మంది స్థానిక స్వర్ణకారులకు, కార్మికులకు ఉపాధి




అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది."మన జొన్నగిరిలో ఉత్పత్తి అయిన బంగారు బిస్కెట్లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారంతో పోలిస్తే ఈ స్థానిక బంగారం నాణ్యతలో ఏమాత్రం తీసిపోదు. స్థానికంగానే బంగారం దొరుకుతుండటంతో విదేశీ దిగుమతులు తగ్గుతాయి. మన విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది, రూపాయి బలపడుతుంది. పన్నులపరంగా చూస్తే ప్రస్తుతం విదేశీ బంగారానికి వర్తించే దిగుమతి సుంకం, జీఎస్టీ అన్నీ కలిపే దీన్ని విక్రయిస్తున్నాం.

## ఆపరేషన్ సిందూర్ అమరవీరులను ప్రకటించిన కేంద్రం

**మొదటిపేజీ తరువాయి** - స్మారకంలో ప్రత్యేక శిలాఫలకాలపై వారి పేర్లను శాశ్వతంగా చెక్కనున్నారు.'ఆపరేషన్ సిందూర్'లో భారత సైన్యానికి చెందిన ఐదుగురు, భారత వైమానిక దళానికి చెందిన ఒకరు వీరమరణం పొందారు. వీరిలో సుబేదార్ మేజర్ పవన్ కుమార్ (10 ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్), రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్ (4వ బెటాలియన్, జమ్మూ కశ్మీర్ లైట్ ఇన్‌ఫాంట్రీ), లాన్స్ నాయక్ దినేశ్ కుమార్ (5 ఫీల్డ్ రెజిమెంట్), హవిల్దార్ సునీల్ కుమార్ సింగ్ (237 ఫీల్డ్ వర్క్‌షాప్), అగ్నివీర్ మురళీ నాయక్ (851 లైట్ రెజిమెంట్), భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్ర కుమార్ ఉన్నారు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరి సేవలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి జాతీయ స్థాయిలో గౌరవించింది. ఈ అమరవీరుల్లో రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్‌కు మరణానంతరం దేశంలోని మూడో అత్యున్నత యుద్ధ పురస్కారమైన 'వీర చక్ర'ను ప్రకటించారు. అలాగే భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్ర కుమార్‌కు 'వాయుసేన మెడల్' ప్రదానం చేశారు. ఇటీవల రాష్ట్రపతి భవన్‌లో జరిగిన రక్షణ పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్ తల్లిదండ్రులు వీరచక్రను అందుకున్నారు. దేశ రక్షణలో చూపిన అసాధారణ ధైర్యానికి గుర్తింపుగా ఈ పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. ఈ ఆరుగురిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అగ్నివీర్ మురళీ నాయక్ పేరు ఉంది. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా కళ్లితండాకు చెందినవారు. 2022లో అగ్నివీర్‌గా భారత సైన్యంలో చేరిన మురళీ నాయక్ తొలుత పంజాబ్, అసోంలో విధులు నిర్వహించారు. అనంతరం జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా పాకిస్థాన్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో వీరమరణం పొందారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన యువ సైనికుడు దేశం కోసం ప్రాణత్యాగం చేయడం అప్పట్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.గత ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. దీనికి ప్రతీకారంగా భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై వైమానిక, సైనిక దాడులు నిర్వహించింది. ఉగ్రవాద మౌలిక సదుపాయాలనే లక్ష్యంగా చేసుకుని భారత సాయుధ దళాలు ఈ ఆపరేషన్‌ను అత్యంత వ్యూహాత్మకంగా అమలు చేశాయి. ఈ సైనిక చర్యలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదసిర్ అహ్మద్ వంటి మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులతో పాటు వంద మందికిపైగా ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్రం వెల్లడించింది. భారత సైన్యం చేపట్టిన ఈ దాడులతో పాకిస్థాన్ తీవ్ర ఒత్తిడికి లోనైంది. అనంతరం ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయిలో చర్చలు జరిగాయి. ఆ చర్చల ఫలితంగా 2025 మే 10 నుంచి సరిహద్దులు, గగనతలంలో కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయి.ఇప్పటి వరకు 'ఆపరేషన్ సిందూర్'లో వీరమరణం పొందిన జవాన్ల వివరాలను అధికారికంగా ప్రకటించలేదు. తాజాగా నేషనల్ వార్ మెమోరియల్ వెబ్‌సైట్‌లో వారి పేర్లను 'రోల్ ఆఫ్ ఆనర్-2025'లో చేర్చడంతో ఈ ఆరుగురు అమరవీరుల త్యాగానికి దేశం అధికారిక గుర్తింపు ఇచ్చినట్లైంది. త్వరలో జాతీయ యుద్ధ స్మారకంలోని శిలాఫలకాలపై వారి పేర్లు శాశ్వతంగా చెక్కనుండటంతో భారత సైనిక చరిత్రలో వారి సేవలు చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన ఈ వీరజవాన్లకు యావత్ దేశం మరోసారి ఘనంగా నివాళులర్పిస్తోంది.

## ఎస్ఐఆర్‌కు ఏడాది పూర్తి, 6 కోట్ల ఓట్లు తొలగింపు

**మొదటిపేజీ తరువాయి** -

కూడా పడుతోంది. బంగాల్, బిహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్ల డేటాను సామాజిక భద్రతతో అనుసంధానం చేయడంతో, ఓటు హక్కు కోల్పోయిన వారు ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా దూరమవుతున్నారు. ఈ భారీ ప్రక్షాళన కార్యక్రమం ప్రాముఖ్యతను గుర్తిస్తూ, దీనిని ఎన్‌సీఈఆర్‌టీ సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల్లో కూడా చేర్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులను తొలగించడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని అందులో వివరించారు. ఇక గత ఏడాది అక్టోబరు 27న ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండో దశ ప్రారంభమైంది. దీని ద్వారా ఈ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను ఏకంగా 10.2 శాతం మేర కుదించారు. ప్రక్షాళనకు ముందు 50.99 కోట్లుగా ఉన్న ఓటర్ల సంఖ్య 45.81 కోట్లకు పడిపోయింది. అంటే 5.18 కోట్లకు పైగా పేర్లను తొలగించారు. ఇందులో మరణించిన 66,88,000 మంది పేర్లను జాబితా నుంచి తీసేశారు. అత్యధికంగా యూపీలో 25.47 లక్షలు, బంగాల్‌లో 24.16 లక్షల మంది చనిపోయిన వారి ఓట్లను తొలగించారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత మరో 63.16 లక్షల పేర్లను డిలీట్ చేశారు.ప్రస్తుతం (ఎస్ఐఆర్) ప్రక్రియ మూడో దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 14న మూడో దశ సవరణ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏకంగా 36.73 కోట్ల మంది ఓటర్ల జాబితాలను ఎన్నికల సంఘం నిశితంగా పరిశీలిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ మూడో దశ సవరణ ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.బంగాల్‌లోని మాల్దాలో ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొన్న ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటన అప్పట్లో యావత్ దేశాన్ని కుదిపేసింది. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ ఆందోళనకారులు ఈ చర్యకు దిగారు. మొదట న్యాయాధికారులతో సమావేశం కావాలని నిరసనకారులు కోరగా, అందుకు అనుమతి నిరాకరించడంతో అధికారులను నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని జ్యుడీషియల్ అధికారులను నిర్బంధం నుంచి విడిపించారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సైతం మండిపడింది. ఇది దురదృష్టకర పరిణామమని ఆవేదన వ్యక్తం చేసింది. దీన్ని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిగా పేర్కొంది. బంగాల్‌లో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలాయని వ్యాఖ్యానించింది. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బంధించాయని, ఆ రోజు అర్ధరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని స్వయంగా సీజేఐ వెల్లడించారు.

## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

**మొదటిపేజీ తరువాయి** - రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా కొనసాగుతున్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో సంజయ్ జాజును ప్రభుత్వం నియమించింది.కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్న సంజయ్ జాజును తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రధాన కార్యదర్శి పోస్టుకు సంజయ్ జాజుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ పేరును కూడా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. చివరికి సంజయ్ జాజు వైపే ఆయన మొగ్గు చూపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు, కేంద్ర సర్వీసు నుంచి ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చారు. ప్రారంభంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సబ్ కలెక్టర్‌గా, పశ్చిమగోదావరి కలెక్టర్‌గా, హైదరాబాద్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా, కమిషనర్‌గా పని చేశారు. 2014 నుంచి కేంద్ర సర్వీసులో ఉన్నారు. సంజయ్ జాజు 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు.పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక సీఎస్‌గా సంజయ్‌జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. సీఎంవోలోని స్పీడ్ విభాగం సీఈవోగా, పరిశ్రమలు-పెట్టుబడుల విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సంజయ్ జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. కాగా సీఎస్‌గా పదవీ విరమణ చేయనున్న కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రి సలహాదారుడిగా నియమించనున్నారు.మరోవైపు రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. చేనేత హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ నియామకమయ్యారు. విపత్తు నిర్వహణ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియామకం కాగా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.జీఏడీ ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె.చంద్రకళ, చేనేత, హస్తకళల జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా బి.అజిత్ రెడ్డి, టీజీ రెడ్కో వీసీఎండీగా ముషారఫ్ అలీ ఫారుఖీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా కె.గంగాధర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా టి.వెంకన్న, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్ నియమితులయ్యారు.

## ప్రభుత్వానికి విజయశాంతి కీలక ప్రతిపాదన

**మొదటిపేజీ తరువాయి** - సారించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సీనియర్ నేత విజయశాంతి డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులను ఆయా కళాశాలల్లో విద్యా నాణ్యత, ప్రమాణాల అమలుతో ముడిపెట్టాలని ఆమె సూచించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఆదేశాలను విజయశాంతి స్వాగతించారు. అయితే, ప్రభుత్వ చెల్లింపులు, విద్యార్థుల నుంచి ఫీజుల వసూళ్ల కోసం ఆరాటపడే యాజమాన్యాలు, నాణ్యమైన విద్యను, కనీస వసతులను అందించడంలో విఫలమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ఫీజులు వసూలు చేసే హక్కు ప్రైవేట్ యాజమాన్యాలకు ఉన్నప్పటికీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యతను కూడా వారు విధిగా నెరవేర్చాలి" అని ఆమె స్పష్టం చేశారు. గతంలో విజిలెన్స్ కమిషన్ సమర్పించిన నివేదిక సైతం పలు ప్రైవేట్ కళాశాలల్లో సరైన వసతులు లేవని స్పష్టం చేసిన విషయాన్ని విజయశాంతి గుర్తుచేశారు. ఈ అంశాన్ని తాను ఇదివరకే శాసనమండలిలో సైతం ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. ప్రజాధనంతో చెల్లించే రీయింబర్స్‌మెంట్ నిధులు విద్యార్థుల భవిష్యత్తుకు నిజమైన ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యా సంస్థలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# డోన్ లో వైసీపీ కార్యాలయంలో బిఎల్ఓ లతో సమావేశం





డోన్ టౌన్, జూన్ 26,(సీమ కిరణం న్యూస్): ఈరోజు శుక్రవారం యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి డోన్ పట్టణంలోనీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డోన్ పట్టణ అన్ని వార్డుల బి ఎల్ ఎ లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు , ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి ,జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ ,జడ్పీటీసీ రాజకుమార్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ చంద్రుడు , మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ , బి.ఎల్.ఏ ల కన్వీనర్ ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి మరియు అన్ని వార్డుల బి.ఎల్.ఏ లు పాల్గొన్నారు.

# ముదురుతున్న ఫెవికాల్ బంధం!

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మొదలవలేదేమిటా అని అనుకుంటున్నామో లేదో మొదలెట్టేశారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందనీ, సీమ ఎడారి అవుతోందనీ కొన్ని గొంతులు ఆనవాయితీ ప్రకారం నిందించడం మొదలెట్టాయి. ఆ కుటుంబం అధికారంలో ఉంటే సీమ పచ్చగా మారిపోతుంది. అధికారం పోగానే సీమ ఎడారి అయిపోతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కులాల కుంపట్లు రాజుకుంటున్నాయి. ఇది కూడా ఆ కుటుంబం అధికారంలో లేనప్పుడే. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించకపోతే సీమ ఏమైపోవాలి అంటూ వైసీపీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం కర్నూలులో ఒక సభ నిర్వహించారు. ఎన్జీటీ ఆదేశాల వల్ల ఈ పథకం 2020లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఆగిపోయింది. ఆ తర్వాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి దాని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోగానే ఆ పథకం గుర్తుకు వచ్చింది. ఇంకేముందీ, ఆ కుటుంబం కోసం పనిచేసే కొంత మంది రాయలసీమ మోతుబరులు స్వరాలు సవరించుకుంటున్నారు. సీమకు అన్యాయం చేస్తారా? అంటూ గొంతు విప్పే పనిలో ఉన్నారు. ఇక్కడ కీలకమైన మరో అంశం కూడా ఉంది. జగన్‌రెడ్డి కోసం రాయలసీమకు చెందిన మోతుబరులే కాకుండా తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ కూడా పనిచేస్తుంటుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం ద్వారా కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నారని భారత రాష్ట్ర సమితి గతంలో విమర్శించింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కూడబలుక్కొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్వహించిన పోరుబాట గురించి భారత రాష్ట్రసమితి పట్టించుకోలేదు. తెలంగాణకు ద్రోహం చేయాలనుకోవడం ఏమిటి? అని జగన్‌రెడ్డిని నిలదీయలేదు. తెలుగుదేశం పార్టీ లేదా మరో పార్టీ ఈ పని చేసి ఉంటే బీఆర్ఎస్ నాయకులు నోటికి పనిచెప్పేవారు. కేసీఆర్ పత్రికలో గుండెలు బాదుకొనేవారు. వైసీపీ నిర్వహించిన సభ గురించి కేసీఆర్ పత్రికలో ఒక్క వార్త కూడా రాయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ఎడిషన్‌లో కూడా ప్రముఖంగా ప్రచురించే జగన్‌రెడ్డి రోత మీడియాలో కూడా ఈ వార్త కనిపించలేదు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో తాము చేసే రాజకీయాల వల్ల తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఇబ్బంది కలగకూడదు అని జగన్ అండ్ కో భావిస్తున్నారన్నమాట! అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టే కార్యక్రమాలను కేసీఆర్ సొంత మీడియా కప్పిపెడుతోంది. అంటే తెలంగాణ ప్రయోజనాల కన్నా జగన్‌రెడ్డి ప్రయోజనాలే కేసీఆర్ అండ్ కోకు ముఖ్యమని అర్థమవుతోంది. తమ రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నప్పుడే అటు జగన్‌రెడ్డికి గానీ, ఇటు కేసీఆర్‌కు గానీ తమ ప్రాంత ప్రయోజనాలు గుర్తుకొస్తాయి.వారు అధికారంలో ఉంటే మాత్రం తమ ప్రాంత ప్రయోజనాలు పట్టవన్నమాట! రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఆందోళన మొదలెట్టిన జగన్‌రెడ్డిని కేసీఆర్ అండ్ కో పల్లెత్తు మాట అనకపోవడానికి కారణం ఏమిటి? చంద్రబాబును తిడుతున్నట్టుగా జగన్‌రెడ్డిని తెలంగాణ ద్రోహి అని ఒక్క రోజైనా విమర్శించారా? నిజానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల శ్రీశైలం జలాల్లో తెలంగాణకు నష్టం జరిగే అవకాశం ఉంది. చంద్రబాబు ప్రతిపాదిస్తున్న నల్లమలసాగర్ వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఏమీ ఉండదంటున్నారు. పోలవరం నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను వినియోగించుకోవడానికే నల్లమలసాగర్‌ను చంద్రబాబు ప్రతిపాదించారు. అయినా గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోతారా అని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. సముద్రంలో కలిసే జలాలను వాడుకుంటే తప్పేమిటి? అని కేంద్ర జల సంఘం చైర్మన్ కూడా ప్రశ్నించడం గమనార్హం. నీళ్ల రాజకీయాలు తెలుగునాట ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ కోసం తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా, మిగులు జలాల ఆధారంగా కాకుండా నికర జలాల ఆధారంగానే ఆ పథకాన్ని చేపట్టాలని వైఎస్ రాజశేఖరరెడ్డి అప్పట్లో నానా యాగీ చేశారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి అధికారం దూరం కాగానే రాయలసీమతో పాటు కులాల కుంపట్లు గుర్తుకు వస్తాయి. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. దీనిపై ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న చంద్రబాబు గానీ, జగన్‌రెడ్డి గానీ అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే, దుమ్ముగూడెం తర్వాత దిగువకు ప్రవహించే గోదావరి జలాల ఆధారంగానే పోలవరం నిర్మితమవుతోంది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చే ఈ వరద జలాలను తెలంగాణ వినియోగించుకోలేదు. వినియోగించుకున్నా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది లేదు. ఎందుకంటే ప్రతి ఏటా కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి దిగువన సముద్రంలో కలుస్తుంది. అయినా ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి అధికారం కోల్పోయినందున నీటి రాజకీయాలకు తెరలేపారు. తెలంగాణ ప్రజల దృష్టిలో చంద్రబాబును దోషిగా చిత్రీకరించాలని కేసీఆర్, రాయలసీమ ప్రజల దృష్టిలో చంద్రబాబును ద్రోహిగా చిత్రీకరించాలని జగన్‌రెడ్డి ఎత్తుగడలు సిద్ధం చేసుకొని పరస్పర సహకారంతో అమలు చేస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య వైరం ముదురుతుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్‌రెడ్డి మధ్య మొదటి నుంచీ వైరం ఉంది. ఈ క్రమంలో తమ ప్రత్యర్థులను ఉమ్మడిగా ఎదుర్కోవాలని కేసీఆర్, జగన్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ రెండు పార్టీలకూ చెందిన సోషల్ మీడియా విభాగాలు కూడా కలసికట్టుగా పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో కేసీఆర్‌కు కష్టం వస్తే వైసీపీ సోషల్ మీడియా రక్షణగా నిలబడుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై ఉమ్మడిగా దాడి చేస్తున్నారు. తెలంగాణ రాజకీయాలతో చంద్రబాబుకు ఏమి పని అని ప్రశ్నిస్తున్న కేసీఆర్ అండ్ కో, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఎందుకు వేలుపెడుతున్నారో వారికే తెలియాలి. తెలంగాణలో జల రాజకీయాలను బీఆర్ఎస్ ముమ్మరం చేయగా, రాయలసీమ హక్కుల పేరిట జల రాజకీయాలకు వైసీపీ తెరలేపింది. రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా తెలంగాణను రక్షణ కవచంగా కేసీఆర్ అండ్ కో ఎలా వాడుకొనే ప్రయత్నం చేస్తున్నారో ఆంధ్రప్రదేశ్‌లో అధికారం పోగానే వైఎస్ కుటుంబం కూడా రాయలసీమను అలా రక్షణ కవచంగా వాడుకుంటూ వస్తోంది. ఇద్దరిదీ ఒకే దారి.ఆంధ్రప్రదేశ్‌లో అధికార మార్పిడి జరిగి ఏడాదిన్నర అయినందున జగన్‌రెడ్డి తన వద్ద ఉన్న అస్త్రశస్త్రాలకు పదును పెడుతున్నారు. రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టడం కోసం స్కెచ్ సిద్ధం చేస్తూనే మిగతా జిల్లాలలో కులాల కుంపట్లను రాజేయడం మొదలుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కమ్మ-- కాపు కులాల మధ్య విద్వేష బీజాలు నాటింది కూడా ఆ కుటుంబమే. దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత ఈ రెండు కులాలవారూ ఒకే రాజకీయ వేదిక పంచుకుంటున్నారు. సహజంగానే ఇది జగన్‌రెడ్డి కడుపు మంటకు కారణం అవుతోంది. కమ్మ--కాపులది డెడ్లీ కాంబినేషన్. ఈ కాంబినేషన్‌కు ఇప్పుడు బీసీలు, మాదిగలు, ముస్లింలు జత కలిశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి బలమైన రాజకీయ వేదికగా రూపొందింది. ఈ కారణంగా గత ఎన్నికల్లో కూటమి 164 సీట్లలో గెలుపొందింది. అది కూడా భారీ మెజారిటీలతో. కమ్మ--కాపులు కలవకుండా ఇప్పటిదాకా అడ్డుకుంటూ వచ్చారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చోటుచేసుకున్న అరాచకాలను గమనించిన జనసేనాని పవన్ కల్యాణ్ పరిణతి ప్రదర్శించి తెలుగుదేశం పార్టీతో చేతులు కలిపారు. పవన్ కల్యాణ్ తెలుగుదేశంతో జట్టు కట్టకుండా అడ్డుకోవడం కోసం ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి చెయ్యని ప్రయత్నం లేదు. ఆ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమిలో విభేదాలు రాకపోతాయా అని ఏడాదిన్నరగా ఎదురుచూశారు. అలాంటి సంకేతాలు కనిపించకపోగా కనీసం మరో పదిహేనేళ్లపాటు కూటమి ఐక్యంగా ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్ కోసం అది అవసరమని పవన్ కల్యాణ్ పదే పదే ప్రకటిస్తున్నారు. దీంతో కాపులను పవన్ కల్యాణ్ నుంచి దూరం చేయడానికి జగన్ అండ్ కో వ్యూహ రచనకు శ్రీకారం చుట్టారు. కాపులు పవన్ కల్యాణ్‌కు దూరమైతే కూటమి దానంతట అదే బలహీనపడుతుందన్నది వారి అభిప్రాయం. తమ వ్యూహాన్ని అమలుచేయడానికి అనువైన సమయం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. అంబటి రాంబాబు రూపంలో అటువంటి అవకాశం వచ్చిందని భావించి తమ వ్యూహాన్ని అమలుచేయడం మొదలెట్టారు. రాజశేఖరరెడ్డి శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చిన అంబటి రాంబాబు 1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తనను తాను కాపు నాయకుడిగా ఎప్పుడూ ప్రకటించుకోలేదు. కాపు జాతి కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, తాను కాపు నాయకుడిని కాదని ఆయనే స్వయంగా ప్రకటించుకున్నారు కూడా. తన ముగ్గురు కుమార్తెలలో ఇద్దరికి కమ్మ సామాజికవర్గానికి చెందిన వారితో వియ్యం అందుకున్నారు. వాస్తవ నేపథ్యం ఇది కాగా, జగన్ అండ్ కో ఇప్పుడు అకస్మాత్తుగా రాంబాబును కాపు నాయకుడిగా మార్చివేశారు. నాలుగు రోజుల క్రితం అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబును పరుష పదజాలంతో దూషించారు. ప్రతిగా తెలుగుదేశం పార్టీకి చెందినవారు అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేశారు. నిజానికి ఇది తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదు. అయితే జగన్‌రెడ్డి పాలనలో ఇలాంటి దాడులు పరిపాటిగా ఉండేవి. నాటి దాడుల బాధితులు ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఎదురుచూస్తున్నారు.ఈ కారణంగానే గతంలో అడ్డగోలుగా ప్రవర్తించిన వారిపై ఇంకెప్పుడు చర్యలు తీసుకుంటారు? మీకు చేతకాదా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబుది విచిత్రమైన పరిస్థితి. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న కార్యకర్తలను సంతృప్తిపరచడానికి చట్టవిరుద్ధమైన చర్యలను అనుమతించలేని స్వభావం ఆయనది.

# రెండేళ్లలో చేసిన మంచి ప్రజల్లోకి తీసుకెళ్లండి





## రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గుప్తా

## మౌర్య ఇన్ లో రెండేళ్ల పాలనపై కర్నూలు నియోజకవర్గ విజయోత్సవ సభ

కర్నూలు ప్రతినిధి, జూన్ 26, (సీమకిరణం న్యూస్): కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కర్నూలు నియోజకవర్గ పరిధిలో ఊహించని విధంగా అభివృద్ధి చేశామని, దీనిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. మౌర్య ఇన్ లోని ఆయన కార్యాలయంలో కూటమి పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గీతా మాధురి, బీజేపీ కర్నూలు నియోజకవర్గ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్, జనసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి అర్షద్, నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంలో 33 వార్డుల్లో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. కర్నూల్ లో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు విఫలమవుతున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ జరుగుతున్న అభివృద్ధిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన చెప్పారు. ఇప్పటికైనా చేసిన పనిని ప్రజలతో చెప్పుకోవాలని ఆయన నాయకులు కార్యకర్తలకు సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు ముందు వరుసలో ఉంటారన్నారు. వీటిని ఎప్పటికప్పుడు ఖండించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో పెన్షన్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తప్పకుండా పాల్గొనాలని ఆయన కోరారు. ఇక ఎస్ ఐ ఆర్ విషయంలో నాయకులందరూ అలర్ట్ గా ఉండాలని చెప్పారు. ప్రధానంగా దొంగ ఓట్లు తీయించడంలో అందరూ కష్టపడాలని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కర్నూలు జిల్లాకు పెట్టుబడులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రిలయన్స్ ఇప్పటికే 7000 కోట్లతో ప్లాంట్ చేపట్టిందని.. మరో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంటు ఇప్పటికే ఏర్పాటు అయిందని, భవిష్యత్తులో స్టీల్ ప్లాంట్ ను విస్తరించనున్నట్లు తెలిపారు. ఇక కర్నూల్ లోని సి క్యాంప్ ప్రభుత్వ క్వార్టర్స్ లో హైకోర్టు బెంచ్ తప్పకుండా ఏర్పాటు చేస్తామని దీంతోపాటు నూతన కలెక్టరేట్ భవనం నిర్మిస్తామన్నారు.

# వెల్దుర్తిలో ప్రశాంతంగా ముగిసిన మొహరం సంబరాలు





## వెల్దుర్తిలో మొహర్రం వేడుకలు: భక్తి పారవశ్యంతో మునిగిన పట్టణం

## హసన్ హుస్సేన్ బాటలో వెల్దుర్తి: మతసామరస్యానికి ప్రతీకగా మొహర్రం

వెల్దుర్తి,జూన్ 26 (సీమ కిరణం న్యూస్ ) : కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణంలో నిస్థానిక మొహరం వేడుకలతో శుక్రవారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తిశ్రద్ధలు, సంప్రదాయాలు, మత సామరస్యం కలగలిసి పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాలు, పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులతో పాటు హిందూ సోదరులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని పరస్పర ప్రేమాభిమానాలను చాటారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన తాజియాల ఊరేగింపులు పట్టణ వీధుల గుండా భక్తి పారవశ్యంతో కొనసాగాయి. డప్పుల మేళాలు, మతపరమైన ప్రార్థనలు, సంప్రదాయ కార్యక్రమాల మధ్య ఊరేగింపులు సాగుతుండగా, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో తిలకించారు. పట్టణమంతా పండుగ శోభతో కళకళలాడింది.వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన ఏర్పాట్లు, జరిగాయి, అధికారుల అప్రమత్తత, ప్రజల సహకారంతో కార్యక్రమం ఆద్యంతం ప్రశాంతంగా, విజయవంతంగా సాగింది.మొహరం వేడుకలు వెల్దుర్తిలో మత సామరస్యానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపై కలిసి పాల్గొని సోదరభావాన్ని చాటడం విశేషంగా నిలిచింది. ప్రజల సహకారం, నిర్వాహకుల సమన్వయం పాటించారు,పోలీసు శాఖ సమర్థవంతమైన ఏర్పాట్లతో ఈ ఏడాది మొహరం వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా కొనసాగించారు

# జూన్ 28 వ తేదీన పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు , (సీమకిరణం న్యూస్):జూన్ 26 :- జిల్లాలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శుక్రవారం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కు సంబంధించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని జూన్ 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 28 వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలను వేస్తారని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు 29, 30 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 3,52,164 మంది ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేయించాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం 1630 పోలియో బూత్ లనుఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్లలోపు పిల్లలకు జూన్ 28న సమీప పోలియో బూత్‌లో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాల్లో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఆడియో వీడియోలను పట్టణాలు, కర్నూలు నగరంలో ప్రదర్శించాలని ట్రాఫిక్ సిగ్నల్ ల వద్ద అనౌన్స్మెంట్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీల ద్వారా టామ్ టామ్ ద్వారా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు..విద్యార్థులు,ఎన్జీవోలు, మహిళా సంఘాలు తదితరులతో ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ డీఈవో, మున్సిపల్ కమిషనర్లు, డి ఆర్ డి ఏ, మెప్మా పీడీలను ఆదేశించారు. .. అంగన్వాడీ టీచర్లు, ఆశా, ఏఎన్ఎం ల ద్వారా వినియోగించుకొని పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. మిస్ అయిన పిల్లలకు మరుసటి రోజు ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయించాలన్నారు. సిడిపిఓ లు, సూపర్వైజర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పీడీని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రజలకు తెలిసే విధంగా బస్సులకు స్టిక్కర్లను అతికించడం, ఆడియో, వీడియో ల ప్రదర్శన చేయాలన్నారు. 27వ తేదీన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని, ప్రేయర్ లో పల్స్ పోలియో తేదీల గురించి పిల్లలకు చెప్పాలని, బ్లాక్ బోర్డ్ మీద తేదీలను రాయించి, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. మహిళా సంఘాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, వారి పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడి, మెప్మా పీడీని ఆదేశించారు.పోలియో వ్యాక్సిన్ నిల్వ ఉంచిన గవర్నమెంట్ హాస్పిటల్స్, పిహెచ్సిలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా



ఉండేలా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. కార్మికులు, వలస వచ్చిన వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సమాచారశాఖ డిడి ని ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ప్రదీప్ కుమార్, ఐసిడిఎస్ పిడి విజయ, డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, డిఇఓ సుధాకర్, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఎస్ఐఆర్' వేగవంతానికి ప్రత్యేక చర్యలు

## కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

## శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెయిన్

కర్నూలు (సీమకిరణం న్యూస్):జూన్ 26 : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) ప్రక్రియ ను వేగవంతం చేయాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బుధవారపేట 122, 123, 124, ఖల్లా 192, 193 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, 2002 ఓటరు జాబితాను 2026 జాబితాతో సరిపోల్చి, స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాలు పూరించారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నప్పుడు వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలని ఈఆర్వో, బిఎల్వోలకు



సూచించారు.ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఎస్ఐఆర్‌లో ఎన్యూమరేషన్ ఫారాల అందజేత, డిజిటలైజేషన్ ప్రక్రియకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. విద్యావంతులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ఉద్యోగులు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావొచ్చని, తమ వీధిలో ఉన్న ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పూరింపులో సహకారం అందించాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఇరుగుపొరుగున ఉన్న వారు సమాచారం అందించాలని, అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు.అదేవిధంగా ఈ శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయడం, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను చేపట్టనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఆర్వో ధనుంజయ, సూపర్వైజర్లు వేణుప్రియ, రసూల్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పైచదువులకు భరోసా..
# ఇలా బంపర్ రిటర్న్స్.. 21 ఏళ్లు వచ్చే వరకు చేతికి రూ. 20 లక్షలు!




భారత్‌లో ద్రవ్యోల్బణం అంతకంతకూ పెరిగిపోతోంది. అన్ని ఖర్చులూ పెరిగిపోతున్నాయి. పిల్లల చదువుల ఖర్చులు కూడా ప్రతి సంవత్సరం 7 నుంచి 10 శాతం పెరుగుతున్నాయి. మరోవైపు క్షీణిస్తున్న రూపాయి విలువ కూడా దీనికి అదనం అని చెప్పొచ్చు. ఒకప్పటితో పోల్చితే పిల్లల ఉన్నత చదువుల ప్రణాళిక ఇప్పుడు ఇంకా క్లిష్టంగా మారింది.మయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని %ఖూప్త్రశీఅవ% 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపు: ద్రవ్యోల్బణం ప్రతి నెలా పెరుగుకుంటూ పోతున్న తరుణంలో పిల్లల చదువులు కూడా భారంగా మారుతున్నాయి. దీంతో ఈ ఆర్థిక సవాలును అధిగమించడానికి ఏం చేయాలనే ప్రశ్న అందరినీ వేధిస్తోంది. దీనికి మనం ఇప్పుడు సమాధానాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. భారతీయుల ఆర్థిక ప్రణాళికల్లో పిల్లల చదువులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. బడిలో చేరినప్పటి నుంచి మొదలుకొని.. ఉన్నత విద్య వరకు మొత్తం ఎంత కావాలో ముందుగానే ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకోసం పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పటి నుంచే.. దీర్ఘకాలిక దృష్టితో ఎక్కువ రాబడి అందించే పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించాలి. అప్పుడు మాత్రమే ఎలాంటి చిక్కులు లేకుండా పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడంలో తల్లిదండ్రులు విజయం సాధించొచ్చు.కాస్త పేరున్నటువంటి బడిలో పిల్లల్ని చేర్పించాలంటే సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇతర ఖర్చులు అదనం. స్కూల్‌లో చేర్చినప్పట్నుంచి.. ఉన్నత విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు ఖర్చు ఎంతవుతుందన్నది అంచనా ముందే వేస్కోవాలి. దీనితో ఎంత మొత్తం పెట్టుబడి పెట్టాలనే విషయంపై స్పష్టత వస్తుంది.మొత్తం ఒకేసారి అవసరం ఉండదు కాబట్టి.. దశల వారీగా ఎప్పుడు ఎంత మొత్తం కావాలన్నది తెలుసుకుంటే.. దానికి అనువైన పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు వీలవుతుంది. పిల్లల అవసరాలకు పెట్టుబడులు పెట్టేటప్పుడు.. లాంగ్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ అందించే వాటినే ఎంచుకోవాలి.పిల్లల చదువుల కోసం పెద్ద మొత్తంలో కూడబెట్టేందుకు ఒక పథకంపైనే ఆధారపడితే చాలదు. సేఫ్‌గా ఉండే రికరింగ్ డిపాజిట్లు మొదలు.. ఎక్కువ నష్టభయం ఉండే షేర్ల వరకు పెట్టుబడులు పెడుతుండాలి. ఈక్విటీ ఫండ్స్‌తో సహా డెట్ పథకాల్ని ఎంచుకోవాలి. ఎక్కువ నష్టభయం ఉండే ఈక్విటీ స్కీమ్స్‌కు ఎంత కేటాయించాలి.. సురక్షిత పథకాలకు ఎంత మళ్లించాలనేది కూడా కీలకం. 10-12 సంవత్సరాల వ్యవధి ఉన్నప్పుడు.. ఈక్విటీ ఆధారిత పెట్టుబడుల్ని ఎంచుకోవాలి. నాలుగైదేళ్లలోనే డబ్బు వెనక్కి రావాలనుకుంటే డెట్ పథకాల్ని పరిశీలించాలి.ఫండ్లలోనూ మదుపు..పిల్లల ప్రత్యేక అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ప్రత్యేక పథకాల్ని తీసుకొస్తున్నాయి. చైల్డ్ గిఫ్ట్ ప్లాన్, చైల్డ్ కెరీర్ ప్లాన్ వంటివి ఉంటాయి. సెబీ రూల్స్ ప్రకారం వీటికి ఐదేళ్ల లాకిన్ వ్యవధి ఉంటుంది. లేకపోతే పిల్లలకు 18 ఏళ్లు నిండే వరకు పథకాలు ఉంటాయి. ఈక్విటీల్లో 65 శాతం, డెట్ ఫండ్లలో 35 శాతం వరకు మదుపు చేస్తాయి. వీటిల్లో కాస్త రిస్క్ ఉన్నప్పటికీ.. లాంగ్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ వస్తాయని చెప్పొచ్చు.పిల్లల పేరిట పాలసీలతో.తల్లిదండ్రుల మొదటి ప్రాధాన్యం పిల్లల కోసం పొదుపు చేయడమే. అందుకోసమే పలు పెట్టుబడి పథకాల్లో మదుపు చేస్తుంటారు. పిల్లల అవసరాలకు మొత్తం డబ్బు అందుబాటులో ఉంటుందని ఏ పథకం కూడా హామీ ఇవ్వదు. పీపీఎఫ్, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, షేర్లు, రియల్ ఎస్టేట్ దేంట్లోనైనా మనం పెట్టుబడి పెడుతూ వెళ్తేనే దీర్ఘకాలంలో లాభాలు అందిస్తాయి.ఉదాహరణకు ఏడాది వయసున్న అమ్మాయి లేదా అబ్బాయికి 21 ఏళ్లు వచ్చే వరకు చేతికి రూ. 20 లక్షలు కావాలనుకుందాం. దీని కోసం పేరెంట్స్.. 12 శాతం వార్షిక రాబడి వచ్చే పథకాల్లో సంవత్సరానికి కనీసం రూ. 25 వేల వరకు మదుపు చేయాల్సి ఉంటుంది. దీనిని కూడబెట్టేందుకు ఎలాంటి అనుకోని పరిస్థితులు కూడా అడ్డురావొద్దు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండాలంటే.. పిల్లల కోసం ప్రత్యేకంగా ఉన్న బీమా పాలసీల్ని ఎంచుకోవాలి. పాలసీల్ని కూడా పిల్లల చదువులో భాగం చేస్తే.. ఒకవేళ కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలోనూ వారి చదువు అవాంతరం ఏర్పడదు.

# అంచనాల్ని మించినా ఇన్ఫోసిస్‌కు
# పెద్ద దెబ్బ.. పడిపోతున్న షేరు.. టార్గెట్ ప్రైస్ తగ్గింపు!



దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్.. గురువారం రోజు నాలుగో త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. కంపెనీ నికర లాభం రూ. 7969 కోట్లుగా నమోదు కాగా.. ఇది అంచనాల్ని మించి రాణించిందని పేర్కొంది. మొత్తం రూ. 28 డివిడెండ్ కూడా ప్రకటించింది. అయితే అంచనాల్ని మించి రాణించినప్పటికీ.. ఇన్ఫోసిస్ స్టాక్ శుక్రవారం సెషన్‌లో పతనం అవుతోంది.సమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుదేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ క్యూ4 (జనవరి- మార్చి) ఫలితాల్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే కంపెనీ ఫలితాల్లో అంచనాల్ని మించి రాణించినా కూడా.. స్టాక్ మాత్రం శుక్రవారం సెషన్లో పడిపోతోంది. సెషన్ ఆరంభంలోనే తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. స్టాక్ మార్కెట్ సూచీలు కూడా పతనం అవుతున్నాయి. ఆరంభంలో భారీ నష్టాలు ఉండగా.. క్రమక్రమంగా కోలుకుంటున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 160 పాయింట్ల నష్టంతో 72 వేల 300 మార్కు పైన ట్రేడవుతోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ స్వల్ప నష్టాలతో 21 వేల 950 మార్కు వద్ద కొనసాగుతోంది.ఇన్ఫోసిస్ స్టాక్ ఇవాళ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న క్రమంలో ఇంట్రాడేలో 3 శాతం వరకు నష్టపోయింది. కిందటి సెషన్లో సంస్థ ఫలితాలకు ముందు స్వల్ప లాభాల్లో ముగిసిన ఇన్ఫోసిస్.. ఇవాళ మాత్రం ప్రారంభంలోనే 2 శాతానికిపైగా నష్టపోయింది. కిందటి సెషన్‌లో షేరు రూ. 1419.25 వద్ద ముగియగా ఇవాళ రూ. 1385 వద్ద ఓపెన్ అయింది. తర్వాత కూడా ఇంట్రాడేలో అలాగే కొనసాగింది. రూ. 1378.75 వద్ద సెషన్ కనిష్టాన్ని తాకింది.ప్రస్తుతం వార్త రాసే సమయంలో ఒక శాతానికిపైగా పతనంతో రూ. 1403.65 వద్ద ఉంది. ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 5.81 లక్షల కోట్ల వద్ద ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 1733 కాగా.. కనిష్ట విలువ రూ. 1215 గా ఉంది.ఇన్ఫోసిస్ మంచి ఫలితాలనే నమోదు చేసినప్పటికీ.. భవిష్యత్తులో వృద్ధికి దోహదం చేసేలా చర్యలు కనిపించలేదని విశ్లేషిస్తున్నారు నిపుణులు. పాజిటివ్ బిజినెస్ అవుట్‌లుక్‌ను మెయింటెయిన్ చేయలేకపోతోందని.. ఇది బలహీన ఫలితాల్ని సూచిస్తుందని చెబుతున్నారు.నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన ఇన్ఫోసిస్ సంస్థకు 30 శాతం పెరిగి రూ. 7969 కోట్లు వచ్చినప్పటికీ.. ఆదాయంలో మాత్రం అంచనాల్ని అందుకోలేదు. దాదాపు 13 బ్రోకరేజీ సంస్థలు సగటున రూ. 38,413 కోట్లు సమీక్షా త్రైమాసికంలో ఆదాయం వస్తుందని అనుకున్నా.. అది రూ. 37,923 కోట్లుగానే నమోదైంది.ప్రస్తుతం స్టాక్ పడిపోతున్నా.. కొన్ని బ్రోకరేజీ సంస్థలు ఇప్పటికీ బై రేటింగ్, న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నాయి. అయితే టార్గెట్ ప్రైస్ మాత్రం తగ్గించడం గమనార్హం. దీంతో రానున్న రోజుల్లో ఈ స్టాక్ ధర మరింత పడిపోయే ప్రమాదం ఉందన్నమాట. అంతకుముందు ఇచ్చిన టార్గెట్ ప్రైస్‌ను కాస్త తగ్గించాయి. అయినప్పటికీ చాలా వరకు ప్రస్తుత ధరతో పోలిస్తే 10 శాతానికిపైగానే ఎక్కువ ఉందని చెప్పొచ్చు.టార్గెట్ ప్రైస్ ఇలా..నువామా టార్గెట్ ప్రైస్‌ను రూ. 1720 గా అంచనా వేసింది. బై రేటింగ్ ఇచ్చింది. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే 21 శాతం ఎక్కువే. జెఫరీస్ టార్గెట్ ప్రైస్ రూ. 1630గా, మోతీలాల్ ఓస్వాల్ రూ. 1650 గా అంచనా వేసింది. నోమురా మాత్రం న్యూట్రల్ రేటింగ్ ఇచ్చి టార్గెట్ ప్రైస్ ప్రస్తుతం ఉన్న రూ. 1400 గా నే పేర్కొనడం గమనార్హం. ప్రభుదాస్ లిల్లాధర్ .. ఇన్ఫీ టార్గెట్ ప్రైస్‌ను రూ. 1375 గా పేర్కొంది. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే ఇంకా తక్కువ.

# డ్రాగన్‌పై గురిపెట్టి.. ఫిలిప్పీన్స్‌కు
# బ్రహ్మోస్త్రాన్ని అప్పగించిన భారత్.. ఇక ఆట మొదలు..!



మన పొరుగున ఉన్న చైనాకు మన పట్ల ఎంత అక్కసు వెళ్లగక్కుతుందో తెలిసిందే. భారత్‌ను దెబ్బతీయడం కోసం అది ఏం చేయడానికైనా వెనుకాడదు. పాకిస్థాన్‌తో చెలిమి చేస్తూ.. ఆ దేశానికి ఆయుధాలను విక్రయించడంతోపాటు మన పొరుగు దేశాలన్నింటినీ తన వైపు తిప్పుకుంటున్న సంగతి కూడా తెలిసిందే. చైనాకు చెక్ పెట్టడం కోసం భారత్ ఇప్పుడు దాని శత్రు దేశాలను తన వైపు తిప్పుకుంటోంది. కీలకమైన ఆయుధాల విక్రయించేందుకు కూడా ఒప్పందాలు కుదుర్చుకుంటోంది.ప్రధానాంశాలు:ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అప్పగించిన భారత్2022 జనవరిలోనే ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంచైనాతో ముప్పు నేపథ్యంలో భారత్‌ను ఆశ్రయించిన ఫిలిప్పిన్స్‌వరమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుభారత్ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఆయుధ దిగుమతిదారు అనే సంగతి తెలిసిందే. ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో 11 శాతం వాటా మనదే. ఓ పాకిస్థాన్, మరో పక్క చైనా.. ఇంకో పక్క ఉగ్రవాదం నుంచి ఎదురవుతోన్న సవాళ్లను ఎదుర్కోవడానికి మన దేశం సైన్యాన్ని పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తోంది. అందులో భాగంగానే రష్యా, అమెరికా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ఇన్నాళ్లపాటు ఆయుధాల దిగుమతులకే పరిమితమైన భారత్.. ఇప్పుడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.భారత్ తాజాగా తోటి ఆసియా దేశమైన ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను ఎగుమతి చేసింది. భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ సూపర్ సోనిక్ మిస్సైళ్లను ఫిలిప్పిన్స్ మెరైన్ కార్పొరేషన్‌కు అప్పగించింది. బ్రహ్మోస్ మిస్సైల్ సిస్టమ్ శుక్రవారం ఫిలిప్పిన్స్‌కు చేరుకుంది. బ్రహ్మోస్ క్షిపణుల కోసం భారత్, ఫిలిప్పిన్స్ మధ్య 2022 జనవరిలోనే 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందంలో భాగంగా మూడు ఎక్స్‌పోర్ట్ వేరియంట్ల బ్రహ్మోస్ మిస్సైల్ వెపన్ సిస్టమ్‌లను మనీలాకు అందజేశారు. ఒక్కో సిస్టమ్‌లో రెండు మిస్సైల్ లాంచర్లతోపాటు ఓ రాడార్, ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఈ మిస్సైల్ లాంచర్ల నుంచి పది సెకన్ల వ్యవధిలో రెండు మిస్సైళ్లను ప్రయోగించొచ్చు. ఈ క్షిపణులను నేల మీద నుంచి మాత్రమే కాకుండా.. జలాంతర్గాములు, నౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌ల నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత తొలి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు భారత్ నుంచి ఫిలిప్పిన్స్ చేరాయి.భారత్ ఆయుధాలను ఎగుమతి చేయడం ఇదే ప్రథమం కాదు. డోర్నియర్-228 ఎయిర్‌క్రాఫ్ట్, ఆర్టిల్లరీ గన్స్, ఆకాశ్ మిస్సైళ్లు, రాడార్లు, పినాక రాకెట్లు, థర్మల్ ఇమేజర్లు తదితర చిన్న చిన్న ఆయుధాలను భారత్ ఇప్పటి దాకా ఎగుమతి చేసింది. కానీ ఫిలిప్పిన్స్‌తో కుదుర్చుకున్న బ్రహ్మోస్ ఒప్పదం భారత్‌కు అతిపెద్ద మిలటరీ ఎగుమతుల ఒప్పందమని చెప్పొచ్చు.ఇది కేవలం ఆయుధాల ఎగుమతి.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి మాత్రమే పరిమితమైన ఒప్పందం కాదు. చైనాను నిలువరించే ప్రయత్నాల్లోనూ ఇదో ముందడుగు కానుంది. ఎందుకంటే.. చైనాకు సరిహద్దు వివాదాలు మన దేశానికే పరిమితం కాలేదు. దాదాపుగా పొరుగున ఉన్న అన్ని దేశాలతోనూ డ్రాగన్‌కు వివాదాలున్నాయి. ఇక దక్షిణ చైనా సముద్రం విషయంలోనైతే తైవాన్ నుంచి ఇండోనేసియా దాకా ఆ సముద్రంతో తీరం పంచుకుంటోన్న పలు దేశాలతో చైనాకు వివాదాలు ఉన్నాయి. ఇప్పుడు ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణుల విక్రయం తర్వాత.. ఈ ప్రాంతంలో భారత్ నుంచి ఆయుధాల కొనుగోలుకు మిగతా దేశాలు కూడా ముందుకొచ్చే అవకాశం ఉంది.అమెరికా, ఫ్రాన్స్, రష్యా, చైనాలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారులుగా ఉన్నాయి. రష్యా ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా ఇతర దేశాలకు ఆయుధాలను ఎగుమతి చేసే పరిస్థితుల్లో లేదు. ఇక అమెరికా ఆయుధాల ధర చాలా ఎక్కువ. ఫ్రాన్స్ విషయంలోనూ ధర అవరోధంగా మారుతుంది. చైనా ఆయుధాల ధర తక్కువే అయినప్పటికీ.. వాటి విశ్వసనీయత ప్రశ్నార్థకం. ఈ పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకొని.. ఆయుధాలను ఎగుమతి చేసే టాప్-10 దేశాల్లో ఒకటిగా మారే దిశగా భారత్ అడుగులేస్తోంది.

# వాట్సాప్‌లో మరో
# ఇంట్రెస్టింగ్ ఫీచర్. ఇక ఆ సమస్యలకు చెక్




ఇటీవల కాలంలో యువత ఎక్కువగా వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెటా యాజమన్యంలోని వాట్సాప్ కూడా వినియోగదారుల మంచి అనుభూతిని ఇవ్వాలనే లక్ష్యంతో కొన్ని నెలలుగా అనేక ఫీచర్లపై పని చేస్తోంది.వాట్సాప్ తాజాగో మరొక ఫీచర్‌ను అప్‌డేట్ చేసే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది మీరు ముందుగా ఎవరికి టెక్ట్స్ చేయాలో నిర్ణయించడంలో మీకు సహాయపడవచ్చని చెబుతున్నారు. ఇటీవల ఆన్‌లైన్‌లో ఉన్న పరిచయాల జాబితాను మీకు చూపే ఫీచర్‌పై వాట్సప్ పని చేస్తుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాట్సాప్ తాజా ఫీచర్ గురించి వివరాలను తెలుసుకుందాం.వాట్సాప్ బీటా వినియోగదారులకు ఇటీవల ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లో యాక్టివ్‌గా ఉన్న పరిచయాల జాబితాను చూపుతుంది. ఇటీవల ఆన్‌లైన్‌లో ఉన్న కొన్ని ఎంపిక చేసిన పరిచయాలు మాత్రమే ఈ జాబితాలో చూపుతాయని గమనించాలి. మీరు మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఇటీవల ఎవరు యాక్టివ్‌గా ఉన్నారో? మీ టెక్స్టలకు సమాధానం ఇవ్వడానికి లేదా ముందుగా మీ కాల్‌లను పికప్ చేసే అవకాశం ఉన్నవారిని తనిఖీ చేయాలనుకుంటే ఈ ఫీచర్ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఫీచర్ ప్రతి కాంటాక్ట్‌కు సంబంధించిన కార్యాచరణ స్థితిని వ్యక్తిగతంగా తనిఖీ చేయాల్సిన అవసరాన్ని తీసివేయడం ద్వారా వినియోగదారుల సందేశ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. వినియోగదారుల గోప్యతను దృష్టిలో ఉంచుకుని బీటా సమాచార నివేదిక ఈ జాబితాలలో వినియోగదారులు చివరిసారిగా చూసిన మరియు ఆన్‌లైన్ స్థితిని చూపదు.ప్రస్తుతానికి గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఆండ్రాయిడ్ కోసం వాట్సాప్ బీటాకు సంబంధించిన తాజా వెర్షన్‌కి అప్‌డేట్ చేసే ఎంపిక చేసిన బీటా టెస్టర్‌ల సమూహానికి కొత్త ఫీచర్ అందుబాటులో ఉంది. రాబోయే వారాల్లో ఇది మరింత మంది వినియోగదారులకు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మీ పరిచయాలతో ఇంటరాక్ట్ అయ్యేలా ప్రోత్సహించడానికి కమ్యూనికేషన్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. చాట్‌ల జాబితా దిగువన ఉంచబడిన ఈ ఫీచర్ వినియోగదారులకు వారి కొనసాగుతున్న చాట్‌లకు అంతరాయం కలిగించకుండా సంభావ్య కొత్త సంభాషణలకు అప్రయత్నంగా యాక్సెస్‌ను అందిస్తుంది. కొత్త చాట్‌లను ప్రారంభించడం కోసం సూచనలను స్వీకరించకూడదని ఇష్టపడే వినియోగదారులు చాట్‌ల జాబితా దిగువన ఉన్న ప్రత్యేక విభాగాన్ని మూసివేయడం ద్వారా సులభంగా నిలిపివేయవచ్చు.

## నాలుగో రోజూ స్టాక్
## మార్కెట్లలో నష్టం.. నెస్లే ఇండియాకు భారీ పతనం..!



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా నాలుగో రోజు నష్టాలతో ముగిశాయి. తొలుత లాభాలతోనే సూచీలు ట్రేడయినా బ్యాంకింగ్ స్టాక్స్ పతనం కావడంతో నష్టాలతోనే ముగిశాయి. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర రీతిలోనే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించే విషయమై మరింత జాప్యమయ్యే సంకేతాలు వెలువడటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది.ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 455 పాయింట్లు (0.63శాతం) నష్టపోయి, 72,489 పాయింట్ల వద్ద నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 152 పాయింట్ల నష్టంతో 21,996 పాయింట్ల వద్ద స్థిర పడింది. సెన్సెక్స్'లో నెస్లే ఇండియా, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ స్టాక్స్ 2-3శాతం నష్టపోగా, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్ స్టాక్స్ కూడా నష్టాలతోనే ముగిశాయి.నెస్లే ఇండియా తన మిల్క్ పొడిలో పంచదార కలిపిందని ఆంగ్ల దిన పత్రికలో వచ్చిన వార్తలను కేంద్రం సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. దీంతో నెస్లే ఇండియా షేర్ భారీగా నష్టపోయింది. జస్ట్ డయల్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 32 శాతం గ్రోత్ సాధించి రూ.115.6 కోట్ల నికర లాభం గడించిందన్న వార్తలతో ఆ సంస్థ షేర్ 13 శాతం పుంజుకున్నది. ఇక దేశీయ స్టాక్ మార్కెట్ లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ గురువారం రూ.లక్ష కోట్లు తగ్గి రూ.393.26 లక్షల కోట్లకు పడిపోయింది. బీఎస్ఈ 30 ఇండెక్సులో 1930 స్టాక్స్ నష్టాలతో, 1867 స్టాక్స్ లాభాలు గడించగా, 132 స్టాక్స్ యధాతథంగా ముగిశాయి.

## వాట్సాప్‌లో ఇంట్రెస్టింగ్ ఫీచర్..
## ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో చెప్పేస్తుంది



ప్రతీ ఒక్కరి స్మార్ట్ ఫోన్‌లో కచ్చితంగా ఉండే యాప్స్‌లో వాట్సాప్ ముఖ్యమైంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ కలిగిన యాప్స్‌లో ఇదీ ఒకటి.ఎప్పటికప్పుడు యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొంగొత్త ఫీచర్లను తీసుకొస్తుంది కాబట్టే వాట్సాప్‌కు ఇంతటి ఆదరణ లభిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా వాట్సాప్ మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో పడింది.సాధారణంగా వాట్సాప్‌లో మనకు తెలిసిన వ్యక్తి ఆన్‌లైన్‌లో ఉన్నాడో లేదో ఎలా తెలుస్తుంది.? ఇందుకోసం సదరు వ్యక్తి ప్రొఫైల్‌ను క్లిక్ చేసి చూడాలి. ఒకవేళ ఆన్‌లైన్‌లో ఉంటే ఆన్‌లైన్‌లో ఉన్నట్లే లేదంటే లాస్ట్ సీన్ ఎప్పుడుందో కనిపిస్తుంది. మరి అలా కాకుండా ఆన్‌లైన్‌లో ఎవరెవరు ఉన్నారో వారి జాబితాను ఒకచోట చూపిస్తే ఎలా ఉంటుంది.? అచ్చంగా ఇలాంటి ఫీచర్‌నే తీసుకొచ్చే పనిలో పడింది వాట్సాప్. ప్రస్తుతం ఈ ఫీచర్ టెస్టింగ్ స్టేజ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వాట్సాప్‌లో మనం ఎవరితోనైనా చాట్ చేయాలంటే కింద కుడివైపు ఉండే 'ప్లస్' సింబల్‌ను క్లిక్ చేసి చాట్‌ను సెలక్ట్ చేసుకొని మెసేజ్ చేస్తుంటాం. వాట్సాప్ తీసుకురానున్న ఈ కొత్త ఫీచర్ సహాయంతో 'ప్లస్' బటన్‌పై క్లిక్ చేయగానే ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో ఒక లిస్ట్ ప్రత్యక్షమవుతుంది. 2.24.9.14 వెర్షన్‌తో ఆండ్రాయిడ్ యూజర్ల కోసం ఈ కొత్త ఫీచర్ బీటా టెస్టింగ్ జరుగుతోంది. ఎవరైతే రీసెంట్‌గా ఆన్‌లైన్‌లో ఉన్నారో వారి వివరాలను ఒక చోట చూపిస్తుంది.మరో ఫీచర్..ఇక స్టేటస్‌కు సంబంధించిన వాట్సాప్ మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్‌ను పరిచయం చేయనుంది. యూజర్ల ఎంగేజ్‌మెంట్ కోసం ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. మన కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారు ఎవరైనా కొత్తగా స్టేటస్ పెడితే వెంటనే పలానా వ్యక్తి స్టేటస్ పెట్టినట్లు మీకు ఒక నోటిఫికేషన్ వస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్‌ను పరీక్షిస్తున్నారు. త్వరలోనే యూజర్లందరికీ ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో పడింది వాట్సాప్.

## పవర్‌ఫుల్ ల్యాప్‌టాప్‌లు..
## కేవలం 20 వేల లోపే.. అద్భుతమైన ఫీచర్స్



7 జనరేషన్ /14 11. ఈ ల్యాప్‌టాప్ ధర రూ. 89,990 అయినప్పటికీ మీరు దీన్ని అమెజాన్‌లో రూ.17,990కి పొందవచ్చు. ఈ ల్యాప్‌టాప్‌పై యజమాని 6 నెలల వారంటీ కూడా ఇచ్చారు.మీరు 11.6-అంగుళాల డిస్‌ప్లే, స్టోరేజీ, 11తో ల్యాప్‌టాప్‌ను చాలా చౌక ధరలో పొందవచ్చు. దీని ధర రూ. 28,990 అయినప్పటికీ మీరు దీన్ని అమెజాన్‌లో రూ. 18,990కి పొందవచ్చు.640: మీరు 10వ తరం ల్యాప్‌టాప్‌ను కేవలం రూ. 16,799కి పొందవచ్చు. మీకు కావాలంటే మీరు దీన్ని నో కాస్ట్ పై కూడా కొనుగోలు చేయవచ్చు. దాని నెలవారీ కోసం మీరు కేవలం రూ. 814 చెల్లించాలి. ఈ ల్యాప్‌టాప్ టచ్‌స్క్రీన్ ఫీచర్‌తో వస్తుంది.: మీరు ఈ 14 అంగుళాల డెల్ ల్యాప్‌టాప్‌ను కేవలం రూ. 21,974కి పొందవచ్చు. మీరు ఎటువంటి ఖర్చు లేకుండా 11 (అప్‌గ్రేడ్ చేసిన) ల్యాప్‌టాప్‌ను కూడా కొనుగోలు చేయవచ్చు. దీని నెలవారీ రూ. 1,065 మాత్రమే.15: ఈ ల్యాప్‌టాప్ అసలు ధర రూ. 33,990 అయినప్పటికీ, మీరు దీన్ని నుండి 38 శాతం తగ్గింపుతో కేవలం రూ. 20,990కి కొనుగోలు చేయవచ్చు. ఈ ల్యాప్‌టాప్ పైన పేర్కొన్న ల్యాప్‌టాప్‌ల మాదిరిగా సెకండ్ హ్యాండ్ కాదు.



## అమెరికలో కలవర పెడుతున్న
## భారత విద్యార్థుల మరణాలు..ఎఫ్ఐడీఎస్ సీరియస్!

గతేడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు దాదాపు 11 మంది విద్యార్థులు వేర్వేరు పరిస్థితిల్లో అమెరికాలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఒక్కసారిగా యావత్ భారత్ తీవ్ర భయాదోళనలు వ్యక్తం చేసింది.నిజానికి మన దేశం నుంచి వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులకై అమెరికా వైపుకే మొగ్గు చూపుతుంటారు. ఇప్పుడు ఆ దేశం సురక్షితమేనే అనే సందేహాలు అందరిలోనూ మెదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా మరణాలపై దర్యాప్తు చేస్తున్న ప్రవాస భారతీయులకు సంబంధించిన ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్(ఎఫ్ఐఐడీఎస్) చాలా షాకింగ్ విషయాలు వెల్లడించింది.ఈ ఘటనలు పునారావృత్తం కాకుండా యూఎస్ అధికారులు, విశ్వవిద్యాలయాలు సంస్థలు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరింది. అంతేగాదు అమెరికాలో ఉండే భద్రతపై పరిజ్ఞానం లేకపోవడం వల్ల పర్యావరణ మరణాలు(మోనాక్సైడ్ విషప్రయోగం, అల్పోష్ణస్థితి), ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరిపించే మానసిక సమస్యలు వల్ల అనుమానాస్పద మరణాలు, హింసాత్మక నేరాలు జరిగినట్లు సర్వేలో వెల్లడించింది. ఆయా కారణాల వల్ల బాధిత విద్యార్థులు మరణాలకు కారణమని ఎఫ్ఐఐడీఎస్ సర్వేలో తేలిందియూఎస్‌లో విద్య అనేది చాలామంది భారతీయ విద్యార్థుల కల అని పేర్కొంది. ఈ భయానక ఘటనలు ఒక్కసారిగా భారత సంతతి విద్యార్థులు, వారి కుటంబాల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తించాయని వెల్లడించింది. ప్రస్తుతం యూఎస్‌లో దాదాపుగా రెండు లక్షలకు పైగా భారత సంతతి విద్యార్థులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం విదేశీ విద్యార్థులలలో సుమారు 25% మంది విద్యార్థుల నుంచి ఫీజులు, ఖర్చులు రూపంలో అమెరికా దాదాపు రూ. 900 కోట్లు వరకు ఆర్జిస్తోందని ఎఫ్ఐఐడీఎస్ చీఫ్ ఖండేరావ్ కాండే అన్నారు. ఈ మరణాలు పెరిగినట్లయితే ఆ ఆదాయానికి గండి పడే అకాశాలు ఉండటమే గాక యూఎస్ విశ్వవిద్యాలయాల భద్రతపై తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తం అయ్యే ప్రమాదం లేకపోలేదని ఎఫ్ఐఐడీఎస్ హెచ్చరించింది.అంతేగాదు దీన్నే అదనుగా చూసుకుని కొందరూ అమెరికా సమాజంపై ద్వేషపూరిత నేరాలకు ఆజ్యం పోసి భారతీయ అమెరికా కమ్యూనిటీ చుట్టూ పుకార్లు వ్యాపించేలా చేస్తున్నట్లు ఎఫ్ఐఐడీఎస్ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఐడీఎస్ భారతీయ అమెరికన్ విద్యార్థులు ఆందోళనలు, భద్రతకు సంబంధించిన సర్వేను ప్రారంభించింది. ఆసక్తిగల భారత సంతతి విద్యార్థులు ఈ ఎఫ్ఐఐడీఎస్ వెబ్‌సైట్‌లోని సర్వేలో పాల్గొని తామ ఎదుర్కొంటున్న భయాందోళనలు గురించి వెల్లడించాలని పిలుపునిచ్చింది.అంతేగాదు అంతర్జాతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న భద్రత, శ్రేయస్సుకి సంబంధించిన ఆందోళనలు పరిష్కరించేలా యూఎస్ అధికారులు కొన్ని చర్యలు తీసుకోవాలని కోరింది ఎఫ్ఐఐడీఎస్సురక్షిత విద్యను పెంపొందించడం: చాలామంది విదేశీ విద్యార్థులుకు తాము ఉన్న నిర్థిష్ట ప్రాంతాల్లో జరిగే నేరాలు, ప్రమాదాల పట్ల అవగాహన ఉండకపోడచ్చు . అందువల్ల విద్యాపరంగా సురక్షితంగా ఉండే ప్రాంతాల్లో ఉండేలా నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడం లేదా శక్తిమంతంగా ఎలా ఎదుర్కొవాలే అవగాహన కల్పించడం వంటివి చేయాలి.రెస్క్యూ విధానాలు మెరుగుపరచడం: అత్యవసర పరిస్థితుల్లో లేదా ప్రమాదంలో ఉన్న విద్యార్థుల భద్రత లేదా వారి క్షేమం నిర్ధారించేలా తక్షణ ప్రతిస్పందన, సమర్థవంతమైన రెస్క్యూ విధానాలు చాలా ముఖ్యమైనవి. దీని వల్ల అంతర్జాతీయ విద్యార్థుల ప్రమాదాలను నియంత్రించగలుగుతాం. తద్వార విద్యారుల జీవితాలను కాపాపడి వస్తారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com